క్లుప్తంగా

చెక్కు అందజేత



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ముత్తోజిపేటకు చెందిన కొండ్ల సమ్మయ్యకు రూ.21,500 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు మంజూరు కాగా ఆదివారం సర్పంచ్ గోలి శ్రీనివాస్, నాయకులు తాళ్లపల్లి రాంప్రసాద్, గ్రామపార్టీ అధ్యక్షుడు పోశాల లక్ష్మీనారాయణ బాధితుడికి అందించారు. ఉపసర్పంచ్ రాయశెట్టి బుచ్చయ్య, రమేష్, శ్రీను, విజేందర్‌రెడ్డి, రమేష్, అంకూష్, అశోక్ పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



సంగెం : మహిళలు పొదుపు చేస్తు స్వయంకృషితో ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ కళావతి అన్నారు. ఆదివారం మండలంలోని కుంటపల్లి జీపీ కార్యాలయంలో స్వామి వివేకానంద మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం 19వ వార్షిక మహాసభ అరుణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పొదుపు సంఘాల ద్వారా రుణాలు పొందిన మహిళలు ఆర్థికస్వావలంబన సాధించాలన్నారు. కార్యక్రమంలోసర్పంచ్ కావటి వెంకటయ్య, సీసీ బొజ్జ సురేష్, వీఓఏ సువర్ణ, కార్యదర్శి సంధ్య, కోశాధికారి శశికళ, ఉపాధ్యక్షురాలు స్వర్ణలత, సహాయ కార్యదర్శి రమాదేవి, మహిళలు పాల్గొన్నారు.

వాణిజ్య రంగంలో రాణించాలి

వర్ధన్నపేట : మహిళలు వాణిజ్య రంగంలో రాణించి ఆర్థికంగా ఎదగాలని జెడ్పీటీసీ మార్గం భిక్షపతి అన్నారు. ఆదివారం మండలంలోని ఇల్లందలో గంగా వీఓలోని మహాలక్ష్మి సంఘం సభ్యురాలు మోడెం కవిత ఏపీజీవీబీ ఇల్లంద శాఖ ఆర్థిక సహకారంతో సెర్ప్ ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసిన మిల్లును ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, తూళ్ల కుమారస్వామి, సీసీ గోలి కొమురయ్య, గంగ వీఓ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి సాయం

రాయపర్తి : పండ్లతోటల పెంపకానికి రాయితీతో కూడిన ఆర్థికసాయం అందించనున్నట్లు ఎంపీడీఓ గుగులోత్ కిషన్‌నాయక్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇందుకుగాను ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు రైతులకు అవకాశం ఉందని ఉపాధి హామీ, పీఎంకేఎస్ అనుసంధానంతో సబ్సిడీపై డ్రిప్ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. నీటి వసతితో ఐదు ఎకరాల లోపు ఉండి జాబ్‌కార్డు కలిగిన వారు అర్హులన్నారు. మామిడి, నిమ్మ, బత్తాయి, జామ, ఆయిల్‌పామ్, మునగ, సపోట, నేరేడు, యాపిల్‌బేర్, దానిమ్మల తోపాటు అర ఎకరంలో డ్రాగన్‌ఫ్రూట్, గట్లమీద నేరేడు, కొబ్బరి, వక్కాయ, సీతాఫలం, చింత చెట్లను పెంచుకునేందుకు గాను అవకాశం ఉందన్నారు. రాయితీని పొందే రైతులు ఈనెల 31లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలి

చెన్నారావుపేట : ముస్లింలపై సీఎం కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే 12శాతం రిజర్వేషన్లు ప్రకటించాలని మైనార్టీ సెల్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఫయాజ్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి ముస్లింకు రూ.లక్ష అందించాలన్నారు. ఎన్నికలు సమీపిస్తుండటంతో ఉచిత హామీలు ఇస్తున్నారని ఆరోపించారు.

నియామకం



దేవేందర్ గౌడ్

దుగ్గొండి : మండలంలోని ముద్దునూరు గ్రామానికి చెందిన మాచర్ల దేవేందర్ గౌడ్‌ను మోకుదెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈమేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరనేని నర్సాగౌడ్ ఆదివారం ఉత్తర్వులు వెలువరించారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్, మాచర్ల అయిలుమల్లు, కందుల శ్రీనివాస్, గొడిశాల సదానందంలకు కృతజ్ఞతలు తెలిపారు. గీత కార్మికుల శ్రేయస్సు కోసం తాను నిరంతరం పాటుపడతానన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



నెక్కొండ : మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన గెల్లె వీరలక్ష్మి తన పాడి గేదెను ఆదివారం గ్రామ సమీప పంట పొలాల వద్దకు మేతకు తీసుకెళ్లింది. కాగా వర్షాలకు విద్యుత్ తీగలు కిందపడడంతో మేత కోసం వెళ్లిన గేదె తీగలను తగలడంతో మృతి చెందింది. సుమారు రూ. 60 వేల నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని వీరలక్ష్మి కోరింది.

వెలగని విద్యుత్ దీపాలు

- గ్రామాల్లో నెలకొంటున్న అంధకారం
- స్పందించని ఈఈఎస్ఎల్ సిబ్బంది
- స్థానికులకు అప్పగిస్తేనే నయమంటున్న సర్పంచ్‌లు

సంగెం : గ్రామ పంచాయతీల్లో వీధిలైట్ల నిర్వహణ చేస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం మూలంగా గ్రామాలు, తండాలు నెలల తరబడి అంధకారంలో మగ్గాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పలు గ్రామాల సర్పంచ్‌లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో వీధిలైట్ల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం ఎల్ఈడీ లైట్లు సరఫరా చేయడంతో పాటుగా మెయింటెనెన్స్ కూడ కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్(ఈఈఎస్ఎల్)కు అప్పగించింది. దీంతో స్థానిక పంచాయతీల నుంచి వీధిలైట్ల నిర్వహణ ఈఈఎస్ఎల్ సంస్థ చేతుల్లోకి వెళ్లింది. మండలంలోని 33 గ్రామపంచాయతీలు, శివారు గ్రామాలు, తండాల్లోను ఈఈఎస్ఎల్ వారు పాత వీధిలైట్లను తొలగించి వాటి స్థానంలో కొత్త ఎల్ఈడీ లైట్లను అమర్చారు. చీకటి పడగానే ఆటోమేటిక్‌గా ఆన్ అవడంతో పాటుగా తెల్లవారగానే ఆఫ్ అయ్యేలా వీటికి సెన్సార్లు అమర్చారు. వీటి నిర్వహణ చూసేందుకు మండలానికి ఇద్దరు చొప్పున వ్యక్తులకు సంస్థ నియమించింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికి మండలంలోని పలు గ్రామాల్లో వీధి లైట్లు బిగించినా కొన్ని వాడల్లో వాటికి మూడో లైన్ ఏర్పాటు చేయకపోవడంతో దిష్టిబొమ్మలా ఉన్నాయి తప్ప బిగించిన దగ్గరి నుంచి ఇప్పటి వరకు వెలుగులు ఇవ్వడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు.



పోచమ్మతండాలో పగటిపూట వెలుగుతున్న లైటు



తిమ్మాపూర్‌లో వెలగని వీధిలైటు

ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు

గ్రామాల్లో ఏర్పాటు చేసిన వీధిలైట్లు వెలగడం లేదని ఈఈఎస్ఎల్ వారికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని పలు గ్రామాల సర్పంచ్‌లు వాపోతున్నారు. మండలంలోని పోచమ్మ తండా, చింతలపల్లి, తిమ్మాపూర్, నల్లబెల్లి తదితర గ్రామాల్లో వీధిలైట్ల సమస్యలు తీరడంలేదని సర్పంచ్‌లు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధిలైట్ల సమస్యలు తీర్చి రాత్రిపూట వెలుగులు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎవరు పట్టించుకోవడం లేదు



పోచమ్మతండా పరిధిలోని మహరాజ్‌తండాలో వీధిలైట్లు వెలగడం లేదని ఫిర్యాదు చేసి 45రోజులు దాటినా సిబ్బంది రావడం లేదు.అసలే వానాకాలం రాత్రిపూట వాడలన్ని చీకటిగా ఉంటున్నాయి. పాములు, తేళ్లు తిరుగుతున్నా కనిపించడం లేదని ప్రజలు భయంతో వణికిపోతున్నారు. మరమ్మతులు చేసి వీధిలైట్లు వెలిగేలా చూడాలి.

- రమాదేవి, పోచమ్మతండా, సర్పంచ్

సమస్య లేకుండా చూస్తాం..



వీధిలైట్లు వెలగడం లేదని పలు గ్రామాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. మూడోలైన్ లేక, టైమర్ పనిచేయక పలు గ్రామాల్లో కొన్ని వాడల్లో లైట్లు వెలగడం లేదు. మండలం మొత్తానికి ఈఈఎస్ఎల్ సిబ్బంది ఒక్కరే ఉండడంతో ఆలస్యం అవుతోంది. మెయింటెనెన్స్ చేసేవారికి తెలిపి ఫిర్యాదు వచ్చిన చోట మరమ్మతులు చేయించి వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకుంటాం.

- కొమురయ్య, ఎంపీఓ, సంగెం

మణిపూర్ దోషులను ఉరి తీయాలి



నర్సంపేట: ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నర్సంపేట : మణిపూర్‌లో మహిళలను హింసించి, అత్యాచారం చేసిన దోషులను కఠినంగా శిక్షించి ఉరి తీయాలని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ ఘటన అందరిని దిగ్భ్రాంతికి గురి చేస్తుందన్నారు. దళిత మహిళా సంఘాలు ఈ సంఘటనపై ఉవ్వెత్తున ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పెండెం రామానంద్, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, బత్తిని రాజేందర్, లక్ష్మణ్‌నాయక్, వేముల సాంబయ్యగౌడ్, ఓర్సు తిరుపతి, చింతల సాంబరెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై దాడి తలదించుకునేలా చేసింది

మణిపూర్‌లో మహిళలపై దాడి చేసి నగ్న ప్రదర్శన చేయడం యావత్ సమాజం తలదించుకునేలా చేసిందని ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి మొగిలి ప్రతాప్‌రెడ్డి, పీవైఎంల్ రాష్ట్ర కార్యదర్శి ఎలకంటి రాజేందర్, పీడీఎస్‌యూ జిల్లా నాయకుడు గుర్రం అజయ్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఆదివారం ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఐఎఫ్‌టీయూ డివిజన్ కుమార్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి ధనసరి సురేష్, అధ్యక్షుడు ఆకుల వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు సుమన్, రంజిత్‌కుమార్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పూలక్క, అశ్విని పాల్గొన్నారు.

మోదీ ప్రభుత్వమే బాధ్యత వహించాలి

పర్వతగిరి : మణిపూర్ దాడులకు మోదీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, సామాజిక కార్యకర్త గడ్డం ఉదయ్, పర్వతగిరి సీపీఐ కార్యదర్శి పర్వతాల ఎల్లస్వామి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కట్ల వీరభద్రయ్య, ఎం.యాకుబ్, వెంకటేశ్వర్‌రావు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి

- మాజీ పోలీస్ కమిషనర్ కేఆర్ నాగరాజు



వర్ధన్నపేట : కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేస్తానని మాజీ పోలీస్ కమిషనర్ కేఆర్.నాగరాజు అన్నారు. వర్ధన్నపేట పట్టణంలో ఆదివారం నిర్వహించిన కాంగెస్ కార్యకర్తల పరిచయ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. తన తండ్రి స్ఫూర్తితో పోలీస్ అధికారిగా ఉద్యోగం సాధించి, అంచలంచెలుగా క్రమశిక్షణ గల అధికారిగా ఉన్నత స్థాయికి ఎదిగానని తెలిపారు. ఎదుటి వ్యక్తికి న్యాయం చేయకున్నా.. నష్టం కలిగించొద్దని తండ్రి మాటలను గుర్తుంచుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగానన్నారు. చాలా మంది అధికార పార్టీలో చేరమని సూచించారని, కానీ ఆ పార్టీలో స్వేచ్ఛగా మాట్లాడే హక్కులేదని తెలిపారు. ఈ నెల 30న కొల్లాపూర్‌లో నిర్వహించనున్న రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు వెల్లడించారు. 1989లో వర్ధన్నపేట పోలీస్ స్టేషన్‌లో ప్రొబేషనరీ ఎస్సైగా ప్రస్థానం ప్రారంభించి ఉన్నత స్థాయికి చేరానని, అదేవిధంగా ప్రజల ఆశీస్సులతో మళ్లీ ఇక్కడి నుంచే రాజకీయ ప్రస్థానం ప్రారంభిస్తున్నట్లు వివరించారు. బాల్యం అంతా మామునూరు క్యాంపులోనే సాగిందన్నారు. తనను సార్ అని సంబోధించవద్దని.. అన్నా అని పిలిస్తే అంతకంటే సంతోషం మరోటి లేదని చెప్పారు. నాయకులు అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, సత్యనారాయణ, చోటేమియా, పోశాల వెంకన్న, కమ్మగోని ప్రభాకర్, సమ్మెట సుధీర్, బర్ల బాబు, రవీందర్‌రెడ్డి, సాయిలు పాల్గొన్నారు.

బీజేపీది ఒకే దేశం.. ఒకే సిద్ధాంతం

మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



నెక్కొండ: పార్టీలో చేరిన వారితో రేవూరి

నెక్కొండ : ఒకే దేశం.. ఒకే సిద్ధాంతంతో బీజేపీ పని చేస్తోందని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకొర్పోలులో ఆదివారం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశానికి రేవూరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏం లేదని, ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు పార్టీలోకి చేరగా.. ఆయన బీజేపీ కండువా కప్పి స్వాగతించారు. గటిక అజయ్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, రాంగోపాల్, పులి ప్రసాద్, దయ్యాల వెంకన్న, అనిల్, ఖాజా, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి యువత కృషి చేయాలి

నర్సంపేట : బీజేపీని బూత్‌స్థాయిలో బలోపేతం చేయడానికి యువత కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఈమేరకు పట్టణంలో శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ కూనమల్ల పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో బూత్ అధ్యక్షుడు ఠాకూర్ విజయ్‌సింగ్ అధ్యక్షతన ఆదివారం బూత్ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలన అంతం కావడానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం

గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన దొడు వెంకటమ్మ ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో అదే గ్రామానికి చెందిన స్టేట్ బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ ఆదివారం రూ.5వేల సాయం చేశారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట : మండలంలోని బోడమాణిక్యం తండాకు చెందిన చింబావత్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. కాగా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భూక్యా నర్సునాయక్, ఎంపీటీసీ రమాబాయి, కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి శనివారం రాత్రి రూ.10,000 సాయం అందించారు.

కాల్‌నాయక్ తండాలో..

తీజ్ పండుగ వేడుకలో గాయపడిన కాల్‌నాయక్ తండాకు చెందిన గుగులోత్ రవిని సర్పంచ్ బాదావత్ రజిత పరామర్శించి రూ.2 వేల ఆర్థిక సాయం అందించారు.

నేడు బీఆర్ఎస్ యూత్ సమావేశం

గీసుకొండ : పరకాల పట్టణంలోని లలిత కన్వెన్షన్ హాల్‌లో సోమవారం బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ స్థాయి సమావేశానికి పార్టీ యూత్ కేడర్ గీసుకొండ మండలంలోని అన్ని గ్రామాల నుంచి హాజరు కావాలని బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు సిరిసె శ్రీకాంత్ తెలిపారు.

'బీఆర్ఎస్ పార్టీలో ఎవరు చేరలేదు'

వర్ధన్నపేట : బీఆర్ఎస్ పార్టీలో కాంగ్రెస్ కార్యకర్త ఒక్కరూ కూడ చేరలేదని బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం మానుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదుముల్ల భాస్కర్ అన్నారు. ఆదివారం మండలంలోని ల్యాబర్తిలో కాంగ్రెస్ కార్యకర్తలు వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్‌లో చేరారని అసత్య ప్రచారం చేస్తున్నారని భాస్కర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త లేదా నాయకుడు బీఆర్ఎస్‌లో చేరడానికి సిద్ధంగా లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

మైనార్టీలకు రూ.లక్ష సాయంపై హర్షం

రాయపర్తి : రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు రూ.లక్ష సాయం ప్రకటించడాన్ని హర్షిస్తూ ఆదివారం మండలంలోని కాట్రపల్లిలో మైనార్టీ నాయకులు సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు మండల శ్రీధర్, ఎండీ ఎర్ర యాకూబ్, గుంషావళి, ఎండీ నాసర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

పనుల పరిశీలన

నల్లబెల్లి : గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీఓ కూచన ప్రకాశ్ సూచించారు. ఈ మేరకు స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్‌లో భాగంగా మండలంలోని రాంపూర్‌లో ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపట్ల సురేష్, పోతుర్ల రంజిత్, శ్రావణ్ పాల్గొన్నారు.

వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండాలి

రాయపర్తి : వాహనదారులు విధిగా అనుమతి పత్రాలతోపాటు లైసెన్స్‌ను కలిగి ఉండాలని స్థానిక ఎస్సై దేశిని విజయ్‌కుమార్ సూచించారు. ఆదివారం మండలకేంద్రంలోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపినా వారిపై కేసు నమోదు చేయడంతోపాటు జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. తనిఖీలో ఏఎస్సై సదానందం, పోలీసులు రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల సంబురాలు



నర్సంపేట: దివ్యాంగుడికి స్వీటు తినిపిస్తున్న పెద్ది



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగులకు రూ.వెయ్యి పెంచుతూ జీఓ జారీచేయడంతో జాగృతి దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు నూకల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం దివ్యాంగులను అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. దివ్యాంగులకు త్రీ వీలర్ బైకులు, బ్యాటరీ సైకిల్, ఇతర అనేక పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అడ్డ రాజు, ప్రభాకర్, విజయ్‌రాజు, లక్ష్మయ్య, ఊర్మిళ, రజిత, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరిక

బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన 25కుటుంబాలు, దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన ఐదు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాయిడి రవీందర్‌రెడ్డి, కంది కృష్ణారెడ్డి, జున్నుతుల రాంరెడ్డి, యూత్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు

చెన్నారావుపేట : దివ్యాంగులకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం అండగా ఉంటుందని టీవీఎఫ్ రాష్ట్ర కన్వీనర్, దివ్యాంగుల జేఏసీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ పల్లకొండ కుమారస్వామి అన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి రాష్ట్రంలో దివ్యాంగులకు గుర్తింపు లేదన్నారు. దివ్యాంగులకు పెంచిన పింఛన్‌తో రూ.4,016 ఇస్తుండటంతో సీఎం కేసీఆర్, మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పోరాట ఫలితమే డైట్ చార్జీల పెంపు



నర్సంపేట: మాట్లాడుతున్న గణేష్



వర్ధన్నపేట: విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ నాయకులు

నర్సంపేట : గిరిజన సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితమే డైట్ చార్జీల పెంపు చేశారని ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పైసా గణేష్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని ఎస్టీ బాలుర సంక్షేమ వసతి గృహాన్ని ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన సంక్షేమ హాస్టళ్లలోని విద్యార్థులకు డైట్ చార్జీలు సరిపోక అనేక ఇబ్బందులు పడుతుండే పరిస్థితి ఉందన్నారు. డైట్ చార్జీలకు సంబంధించిన అంశంపై గతంలో మంత్రి హరీష్‌రావు సబ్ కమిటీ పంపిన ప్రతిపాదనలు సీఎం కేసీఆర్ ఆమోదించారన్నారు. ఈ చార్జీలు పెంపు అనేది ప్రస్తుతం పెరిగిన ధరలతో పోల్చినప్పుడు కేవలం కంటి తుడుపు మాత్రమేనని అన్నారు. ప్రస్తుతం పెరిగిన ధరలతో డైట్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. గత ఎనిమిది నెలలుగా పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు కూడా విడుదల చేయాలని కోరారు. పెంచిన డైట్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు ప్రస్తుతం నెలకు బాలురకు రూ.62, బాలికలకు రూ.100 ప్రీ మెట్రిక్ హాస్టల్స్‌లో ఇస్తున్నారన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొయ్యల మోహన్, ఎస్ఎఫ్ఐ నాయకులు సురేష్, కిరణ్, రమేష్, నిఖిల్ పాల్గొన్నారు.

డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలి

వర్ధన్నపేట : గురుకుల పాఠశాలల్లో ప్రస్తుతం పెరిగిన ధరలకు డైట్ చార్జీలు పెంచాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చుక్క ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం వర్ధన్నపేటలోని ఎస్టీ ఆశ్రమ బాలికల పాఠశాల, ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాలను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించారు. కాస్మోటిక్ చార్జీలు బాలురకు రూ.500, బాలికలకు రూ.1,000 వసతి గృహాల విద్యార్థులకు పాకెట్ మని రూ.1,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పాకెట్ మని పేరుతో కొంత చార్జీలు ఇచ్చిన ప్రస్తుతం ఇవ్వడం లేదన్నారు. కాస్మోటిక్ చార్జీలు ఈ ధరలతో ఏ మాత్రం సరిపోవన్నారు. ఈ కార్యక్రమంలో నిక్షిప్త, దీప్తి, మహేష్, సమీర్, సంతోష్ పాల్గొన్నారు.

చెక్‌డ్యాం వద్ద పూజలు



చెక్‌డ్యాం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అరూరి

పర్వతగిరి : మండలంలోని రావూరు చెక్‌డ్యాం మత్తడి పోస్తుండడంతో ఆదివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే అన్నారంలో నిర్మించిన నక్షత్ర ఏసీ రెసిడెన్సీ, ఫంక్షన్ హాల్‌ను ఆయన ప్రారంభించారు. ఎంపీపీ లూనావత్ కమల పంతులు, మనోజ్‌గౌడ్, దేవేందర్, సర్పంచ్ బండి సంతోష్‌గౌడ్, చిన్నపాక శ్రీనివాస్, రంగు కుమార్, రాములు, పంతులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం..



ఖానాపురం: గేదెకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు



సంగెం: కళ్లకు గంతలతో కార్మికుల నిరసన



రాయపర్తిలో ఒంటికాలిపై నిల్చొని..

చెన్నారావుపేట : రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు ఉధృతం చేస్తామని మండల అధ్యక్షుడు దూడయ్య అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మె ఆదివారం 18వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో కార్మికులు సాంబయ్య, పాషా, రాజు, రమేష్, సురేందర్, సురేష్ ఉన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నల్లబెల్లి : రాష్ట్ర ప్రభుత్వం జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జీపీ కార్మికుల మండల అధ్యక్షుడు ఎండి.యాకుబ్‌పాషా అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 18వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా యాకుబ్‌పాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీపీ కార్మికులను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. జీఓ నంబర్ 60ప్రకారం వేతనాలను కార్మికులకు అందించాలన్నారు. గుగ్గిళ్ల వెంకటేశ్వర్లు, పడాల రాజు, రాజ్‌కుమార్, తరుణ్, రాజు, గజ్జి స్వప్న, కొత్తపెల్లి సదయ్య, చిరంజీవి, సాంబయ్య, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో జీపీ కార్మికుల నిరసన

సంగెం : జీపీ కార్మికులు ఆదివారం కళ్లకు గంతలతో నిరసన వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు రమేష్, కారోబార్, సిబ్బంది జేఏసీ నాయకులు గుగులోత్ సుమన్, వల్లెం సుధన్‌రెడ్డి, వెంకట్రావ్, చలపతి, జగన్, రాజు, భిక్షపతి, ఐలయ్య, కనకయ్య, నరేష్, అనిత, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

ఒంటికాలిపై నిల్చొని నిరసన

రాయపర్తి : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం జీపీ కార్మికులు ఒంటికాలిపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం గుండాల మండలంలో గుండెపోటుతో మృతిచెందిన జీపీ కార్మికుడు పాలడుగు అరవింద్ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ మౌనం పాటించారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని జిల్లా అధ్యక్షుడు గూడెల్లి ఉప్పలయ్య తేల్చి చెప్పారు. మండల అధ్యక్షుడు లక్ష్మణ్, గారె ఉపేందర్, మల్యాల కుమార్, పద్మ, యాకమ్మ, పూలమ్మ, నాగన్న, సంతోష్, మల్లయ్య, కోమల పాల్గొన్నారు.

గేదెకు వినతి

ఖానాపురం : గ్రామపంచాయతీ కార్మికులు సమస్యల పరిష్కారానికి వినూత్న పద్ధతిలో నిరసన తెలుపుతున్నారు. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ ఉద్యోగులు గేదెకు వినతిపత్రం ఇస్తు నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రభుత్వానికి నువ్వైనా చెప్పవా.. ఇలా అయినా పరిష్కరిస్తారేమో అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్మిక జేఏసీ మండల అధ్యక్షుడు కాసు యాకయ్య, ఉస్మాన్, కుమారస్వామి, భిక్షపతి, యాకుబ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ వర్ధన్నపేట కార్యవర్గం



కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న బాధ్యులు

రాయపర్తి : లయన్స్‌క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట 20వ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడిగా రావుల అనిల్‌కుమార్, కార్యదర్శిగా సునీల్‌కుమార్, కోశాధికారిగా తేరాల మధు, ఉపాధ్యక్షులుగా అల్లాడి సతీష్, కానూరి వెంకన్నలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికైన వారితో ప్రమాణస్వీకారం నిర్వహించి సన్మానించారు. ముఖ్య అతిథులుగా ఐపీడీజీ కన్నా పరశురాములు, పీడీజీ పోకల చందర్, డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ముచ్చా రాజిరెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు, సుదర్శన్‌రెడ్డి, లింగమూర్తి, సరికొండ కృష్ణారెడ్డి, బిల్లా సుభాష్‌రెడ్డి, నాగమల్ల సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.